క్లుప్తంగా

డాక్టర్ గణేష్‌కు పలువురి పరామర్శ



రేపల్లె: వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ ఇటీవల అస్వస్థతకుగురై హైదరాబాద్ ఓ ప్రైవేటు వైద్య శాలలో చికిత్సపొంది స్వగృహానికి వచ్చారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి మండలం గుళ్లప ల్లిలోని తన స్వగృహంలో డాక్టర్ గణేష్‌ను సోమవారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కారుమూరి వెంకట రెడ్డి, పర్చూరు నియో జకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త గాదే మధుసూదన్‌రెడ్డిలు పరామర్శించి త్వరితగ తిన క్రియాశీల రాజకీయాలలోకి రావాలని కోరారు.

శ్రీ అభయాంజనేయుడికి విశేష పూజలు



భట్టిపోలు: భట్టి ప్రోలు బస్టాండ్ సెం టర్‌లో కొలువైన శ్రీ అభయాంజనేయ స్వామి వారి తృతీయ వార్షికోత్సవం సోమవారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి గణపతి పూజ, పుణ్యాహవచ నము, నాగవల్లీ దళాలతో విశేష అర్చన, అఖం డ కర్పూర హారతి కార్యక్రమాలు జరిగాయి. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ కమిటీ, భక్త బృందం పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

సుదర్శనరావుకు ఆర్యవైశ్యుల అభినందనలు



రేపల్లె: రేపల్లె మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా ఇటీ వల బాధ్యతలు చేపట్టిన సుగ్గుల సుదర్శనరా వుకు సోమవారం పట్టణ ఆర్యవైశ్యులు ఆయన క్యాంప్ కార్యాలయంలో అభినందనలు తెలి పారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు అలంక రించాలని కోరారు. మార్కెట్ యార్డు ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని వారు చెప్పారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కాశేపల్లి ఈశ్వరబాబు, వంకాయల రామకృష్ణ, కాశేపల్లి మహేష్ గుప్త, గుర్రం సురేష్, పల్లపోతు ప్రసాద్, తుమ్మలపెంట శివ, రామ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అక్వా కంపెనీలతో అనారోగ్యం పాలవుతున్నాం



బాపట్ల: కర్లపాలెం మండలం దమ్మనవారి పాలెం పరిధిలో ఉన్న సతీష్ మెరైన్, అపర్ణ మెరైన్, ఛాయస్ మెరైన్, అన్నం మెరైన్‌ల నుం చి వెలువడుతున్న విషవాయువులు, వ్యర్థ జలాల వల్ల అనారోగ్యాలకు గురవుతు న్నామని పలువురు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళీకి వినతిపత్రం అందించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు బాధితులు సోమవారం కార్యాలయానికి తరలివచ్చారు. దమ్మన్నవారిపాలెం, బోలాయిపాలెం, దిండి వారిపాలెం గ్రామ పంచాయితీల ప్రజలు, పిట్ట లవానిపాలెం మండల పరిధిలోని ఖాజీపాలెం , పోతనకట్టవారిపాలెం ప్రజలు వినతి పత్రం అందించారు. విష వాయువుల నుంచి తమను కాపాడాలని సూచించారు. రానున్న తరాలకు ఈ సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వినతిలో కోరారు.

వ్యాధుల ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



బాపట్ల: కీటక జనిత వ్యాధులు, రోగ నిర్ధార ణలో ఐక్యంగా సమరం చేద్దామని జిల్లా వైద్యా ధికారిణి డాక్టరు విజయమ్మ పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలో మలేరియా, డెంగీ, బోద కాలు, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుం డా చర్యలను తీసుకోవాలని ఆమె సూచిం చారు. వైద్యశాలల్లో అందరూ అందుబాటులో ఉండాలని ఆమె కోరారు. గ్రామాల్లో అపరి శుభ్రత లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఫ్రైడే.. డ్రైడేను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాట్‌ఫాం పొడిగింపు లేక

ప్రయాణికుల అవస్థలు!

- ప్లాట్‌ఫాం బయట నిలుస్తున్న జనరల్ భోగీలు
- రాత్రి వేళ రైలు ఎక్కాలంటే ఇబ్బందులు
- ప్లాట్‌ఫాం పెంపుదల చేయాలిన వినతి



ప్లాట్‌ఫాం బయట నిలుపుదలగా ఉన్న జనరల్ భోగీలు

భట్టిప్రోలు: భట్టిప్రోలు రైల్వే స్టేషన్‌లో ప్రయా ణికులు రైలు ఎక్కేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా జనరల్ భోగీల్లో ప్రయాణించే వారికి ఈ అవస్థలు కత్తి మీద సాములా మారాయి. రేపల్లె-సికింద్రాబాద్ డెల్టా ఎక్స్‌ప్రెస్ రైలుకు వెనుక 4 జనరల్ భోగీలు, ఇం జన్ తర్వాత 4 జనరల్ భోగీలు ఉన్నాయి. రిజర్వే షన్ లేని ప్రయాణికులకు ఇది మంచి సదు పాయమే అయినా వెనుక 4 జనరల్ భోగీల్లో ప్రయాణించాలి అంటే ఇబ్బందులను ఎదుర్కోక తప్పడంలేదు. భట్టిప్రోలు రైల్వే స్టేషన్ చివర భాగంలో ప్లాట్‌ఫాం సరిపడా లేక చివరి నాలుగు భోగీలు ప్లాట్‌ఫాం దాటి ఆగుతున్నాయి. దీంతో జనరల్ భోగీల్లో ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతూ రైలు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది.

రాత్రివేళ దయనీయమైన పరిస్థితి..

సికింద్రాబాద్ నుంచి రేపల్లెకు(17645) వచ్చే రైలు బండి భట్టిప్రోలు వద్ద రాత్రి 7:39 గంట లకు నిలుపుదల ఉంటుంది. రేపల్లె-వికారాబాద్ డెల్టా ఎక్స్‌ప్రెస్(17626) భట్టిప్రోలు వద్ద రాత్రి 10.53 గంటలకు ఆగుతుంది. ఈ రైళ్ల జనరల్ భోగీలు ప్లాట్‌ఫాం దాటి ఆగుతున్నాయి. ఇవి ఎక్కాలన్నా.. దిగాలన్నా పగటి పూటే నానా అవ స్థలు పడే ప్రయాణికులు ఇక రాత్రివేళ అయితే మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 17625 నంబరు గల కాచీగూడ నుంచి రేపల్లె డెల్టా ఎక్స్‌ప్రెస్ భట్టిప్రోలుకు ఉదయం 5.15 గం టలకు వస్తోంది. దీని జనరల్ భోగీలు గార్డు వైపు 4 భోగీలు ప్లాట్‌ఫామ్ బయట నిలుస్తాయి. తెల్ల వారు జామున కావడంతో కొంత చీకటిలో ఆ నాలుగు భోగీలు ఎక్కి, దిగాలంటే ప్రయాణి కులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే రేపల్లె నుంచి సికింద్రాబాద్ (17646) వెళ్లే బండి భట్టిప్రోలుకు ఉదయం 7.21 గంటలకు వస్తుం ది. గార్డ్ వైపు 4 జనరల్ భోగీలు ప్లాట్‌ఫామ్ బయటే ఉండడంతో ఇదే పరిస్థితి నెలకొంది.



రాత్రివేళ జనరల్ భోగీలు ఎక్కేందుకు వెళుతున్న ప్రయాణికులు

వృద్ధుల్లో భయం.. భయం..

సాధారణంగా ప్లాట్‌ఫాం లేని చోట రైలు ఎక్కి దిగా లంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు ఇక్కడ బండి ఎక్కడా నికి, దిగడానికి భయాందోళనకు గురవుతున్నారు. దీనికి తోడు రాత్రివేళ విష పురుగులు, పాములు ఉంటాయని ప్రయాణికుల్లో భయాందోళన వాతా వరణం నెలకొంది.

అధ్వానంగా రహదారి..

భట్టిప్రోలు రైల్వే స్టేషన్ నుంచి వెల్లటూరు, బాపట్ల రహదారి పల్లంగా ఉండడం వల్ల వర్షపు నీరు నిలుస్తుంది. దీంతో రహదారి ఎత్తు పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు. భట్టిప్రోలు రైల్వే స్టేషన్ నుంచి గ్రామంలోకి వెళ్లే నడక మార్గం ఫుట్ బ్రిడ్జ్ పూర్తిగా దెబ్బతింది. భట్టిప్రోలు, కొల్లూరు, చెరుకుపల్లి మండలాల గ్రామాల ప్రజలు ఇటుగా ప్రయాణం చేయలేక ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం సికింద్రాబాద్, గుంటూరు ప్రయాణం చేసే ప్రయాణికులు రహదారికి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష



నిజాంపట్నం: తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని సీడీపీవో అనసూయ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని మండలం లోని కూచినపూడి గ్రామంలో సోమవారం నిర్వ హించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తల్లిపాల ఆవశ్యకతపై అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లులకు వివరించి చైతన్యపరచాలన్నారు. తల్లి పాల వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి మెండుగా ఉంటుందని చెప్పారు. బిడ్డకు పాలు ఇవ్వటంతో తల్లి, బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. తల్లిపాల ఆవశ్యకతను వివరించే ఫ్లకార్డుల ప్రద ర్శన చేశారు. అనంతరం పలువురు గర్భిణులకు సీమంతం వేడుకలను చేశారు. డాక్టర్ గౌతమి, సూపర్‌వైజర్‌లు వెంకట రత్నం, ప్రసూన, స్వరూప, మహిళా పోలీసు నాగరాణి పాల్గొన్నారు.

ఆలయానికి శంకుస్థాపన

రేపల్లె: బేతపూడి గ్రామంలో పెద్ద అంకమ్మ తల్లి ఆలయ శంకుస్థాపన కార్యక్రమాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు పాల్గొని శంకుస్థాపన చేశారు. కౌన్సిలర్ బేతపూడి వెంకటేశ్వరరావు, వెంకట మహాలక్ష్మి, నాయకులు బొర్రా శ్రీనివాసరావు, షేక్ సుభానీ, పాల్గొన్నారు.

రైతాంగం పక్షాన వైఎస్సార్ సీపీ నిరంతర పోరాటం



మాట్లాడుతున్న మాజీ మంత్రులు సాకే శైలజానాథ్, మేరుగ నాగార్జున

రేపల్లె: రైతాంగం పక్షాన, రైతాంగం సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారధ్యంలో వైఎస్సార్ సీపీ నిరంతరం పోరా డుతూనే ఉంటుందని మాజీ మంత్రి సాకే శైలజా నాథ్ తెలిపారు. రైతుల పక్షాన రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో దీక్ష చేస్తున్న వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబును సోమవారం మాజీ మంత్రి మేరుగ నాగార్జునతో కలిసి ఆయన పరామర్శించి మీడియాతో మాట్లాడారు. దుర్మార్గమైన, దౌర్జన్యమైన చంద్ర బాబు పాలనలో రాష్ట్రంలోని ప్రజానీకం, రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న, ప్రశ్నిస్తున్న కార్య కర్తల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం మెడలు వంచి రైతాంగ సమస్యపై అశోక్‌బాబు అకుంఠిత దీక్షతో విజయం సాధించారన్నారు. మాజీ మంత్రి, వైఎ స్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా, రైతు సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేసింద న్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా వజ్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌బాబుకు వైఎస్సార్ సీపీ నాయకుల పరామర్శ

రేపల్లె: రైతులకు మేలు చేకూర్చాలని కోరుతూ ప్రధాన మురుగు కాలువలో తూటికాడను తొలగిం చి రేపల్లె ఇరిగేషన్ కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త అశోక్ బాబు చేపట్టిన దీక్షను అడ్డుకునే నెపంతో పోలీ సులు బలవంతంగా అరెస్ట్ చేసి దాడి చేయటాన్ని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు తీవ్రంగా ఖం డించారు. రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం చేరి చికిత్సను నిరాకరిస్తూ దీక్ష కొనసా గిస్తున్న అశోక్‌బాబును సోమవారం పలువురు వైఎ స్సార్ సీపీ నేతలు పరామర్శించి అండగా ఉం టామని భరోసా ఇచ్చారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుమూరి వెంకట రెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున, పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త గాదె మధుసూదన్‌రెడ్డి, ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకు మార్, పొన్నూరు మాజీ మున్సిపల్ చైర్మన్ నల్ల మోతు రూత్ రాణి, వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా వజ్రబాబు (డైమండ్ బాబు), పలువురు రైతులు, రైతు సం ఘాల నాయకులు వరికూటి అశోక్‌బాబును పరా మర్శించి సంఘీభావం తెలిపారు.

కొల్లూరు: రైతు సమస్యలపై ప్రాణాలు పణంగా పెట్టి దీక్ష చేస్తున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు పోరాటా నికి అంచలంచలుగా మద్దతు పెరుగుతుంది. రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో గత 4 రోజుల నుం చి దీక్ష చేస్తూ రైతుల కోసం పోరాడుతున్న అశోక్ బాబును వైఎస్సార్ సీపీ మాజీ మంత్రులు, రాష్ట్ర స్థాయి నాయకులు, వివిధ పార్టీ పదవులలో ఉన్న నాయకులు ఇప్పటికే పరామర్శించి తమ సంఘీభావాన్ని ఆయనకు తెలియజేశారు. సోమవారం వరికూటిని ప్రకాశం జిల్లా పీడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ వైఎం.ప్రసాద్‌రెడ్డి(బన్నీ) పరామర్శించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



అశోక్‌బాబును పరామర్శిస్తున్న పర్చూరు సమన్వయకర్త గాదె మధుసూధన్‌రెడ్డి



బాపట్ల జిల్లా అధ్యక్షుడు మెరుగ నాగార్జున, మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యే శివకుమార్



అశోక్‌బాబును వద్ద తాడికొండ సమన్వయకర్త వనమా వజ్రబాబు



అశోక్‌బాబును పరామర్శిస్తున్న వైఎం ప్రసాద్‌రెడ్డి

అక్రమంగా మిలటరీ మద్యం అమ్మకం

నిజాంపట్నం: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సంఘటన మండ లంలోని కోనఫలం గ్రామంలో చోటు చేసుకుంది. నగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ మార్టూరి శ్రీరామ్ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. కోనఫలం గ్రామంలో అడుసుమల్లి వీరశంకర్ గృహంలో 13 మిలటరీ మద్యం సీసాలు ఉన్నాయని ఆయన తెలి పారు. నమ్మదగిన సమాచారంతో తమ సిబ్బం దితో దాడులు చేశామన్నారు. దాడుల్లో లభ్యమైన 13 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని నింది తుడిని అదుపులోకి తీసుకున్నామని ఆయన పేర్కొ న్నారు. అక్రమంగా మద్యం విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా మద్యం విక్ర యాలు జరిపితే 94904 55599 నంబరుకు సమా చారం అందించాలని తెలిపారు. సమాచారం అం దించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు. తనిఖీల్లో కానిస్టేబుల్స్ పి.శ్రీనివా సరెడ్డి, కె.వెంకట రమణ, గోపీకృష్ణ, మురళీ నాగ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి



ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

రేపల్లె: అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం పరి ష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మణి లాల్ డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ పట్టణంలోని ఐసీడీఎస్ కార్యా లయం ఆవరణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అం గన్‌వాడీలకు అనేక రకాల యాప్‌లను తీసుకువచ్చి ప్రభుత్వం పని భారం పెంచుతోందన్నారు. కొత్త నిబంధనలతో సతమతమవుతున్న అంగన్‌వాడీలు ఒకోమారు ఫోన్‌లు పనిచేయకపోవడంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారన్నారు. యాప్‌లన్నీ కలిపి ఒకే యాప్‌గా రూపొందించాలని కోరారు. కార్య క్రమంలో ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ, ప్రాజెక్ట్ యూనియన్ లీడర్స్ కె.రత్నకు మారి, ఎస్.కృష్ణకుమారి, డి.జ్యోతి, టి.నిర్మల జ్యోతి, శివలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అమృతలూరు(కొల్లూరు): ఆన్‌లైన్ భారంతో అనా రోగ్యాల భారిన పడుతున్న అంగన్‌వాడీలు నిరస నకు దిగారు. సోమవారం అమృతలూరు ఐసీడీ ఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వ ర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు ఆప్‌ల భారంతో తాము పడుతున్న ఇబ్బందులపై ఆందోళన వ్యక్తం చేశారు. పనిచేయని నామమాత్రపు ఫోన్‌లను తిరిగి కార్యాలయంలో అప్పగించి, 5జీ నెట్‌వర్క్‌తో కూడిన ట్యాబ్‌లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షుడు బి.అగస్టీన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ లపై పలు రకాల ఆప్స్‌ను తీసుకొచ్చి పనిభారం పెంచిందని విమర్శించారు. కార్యక్రమంలో అంగ న్‌వాడీ యూనియన్ నాయకులు ఎం.రత్నకుమారి, పి.సుజాత, సావిత్రి, పద్మావతి, సీఐటీయూ నాయకుడు పి.మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలను పూర్తిగా తొలగించాలి



తెనాలి అర్బన్: మ్యాన్ హోల్స్‌లోని వ్యర్థాలను పూర్తిగా తొలగించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక సూచించారు. 2వ వార్డులో సోమవారం జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని సోమవారం ఆమె పరిశీలించారు. ఆ ప్రాంతంలో పర్యటిస్తూ రోడ్లపై ఉన్న వ్యర్థా లను తొలగించేలా చర్యలు తీసుకున్నారు. అలాగే కాలువల పూడిక తీత పనులను పరిశీలిం చి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆరోగ్యాధికారి డాక్టర్ మువ్వా యేసుబాబు, టీపీ వో సాంబశివరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాం బశివరావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలి



తెనాలి టౌన్: ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకర రావు పిలుపునిచ్చారు. స్థానిక నెహ్రూరోడ్డులోని గోవ ర్ధనస్వామి దేవాలయంలో సోమవారం సమర సత సేవా ఫౌండేషన్ తెనాలి మండల సమావేశం నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కడియాల సునీల్‌కుమార్, కె.బైరాగి, డి.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మృతవీరుల సంస్మరణ సభ రేపు

తెనాలి అర్బన్: దళిత మృతవీరుల సంస్మరణ సభను చుండూరులో బుధవారం నిర్వహించనున్నట్లు చుం డూరు దళిత బాధితుల పోరాట కమిటీ అధ్యక్షుడు జాలాది మోజెస్ సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. 1991 ఆగస్టు 6న చుండూరు దళితులపై అగ్ర వర్ణాలు దాడి చేసి ఎనిమిది మంది దళితులను హత మార్చిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఉదయం చుండూరులోని రక్తక్షేత్రం వద్ద మృతవీరులకు నివాళు లర్పించి సంస్మరణ సభ నిర్వహించనున్నామని ఆయన అన్నారు. ప్రముఖ దళిత సంఘ నాయకులు, మేధావులు, మానవతవాదులు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని చెప్పారు. అందరూ పాల్గొని జయ ప్రదం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వాడకం నిషేధం



బాపట్ల అర్బన్: సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వాడకం పై నిషేధం ఉందని మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పేర్కొన్నారు. బాపట్ల పట్ట ణంలో సోమవారం పలు దుకాణాలలో ప్లాస్టిక్ వినియోగంపై తనిఖీలు చేశారు. 50 కిలోల ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అపరాధ రుసుముగా వారి నుంచి రూ.6 వేలు వసూలు చేశారు. తనిఖీల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ కరుణ, నజీర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



తెనాలి అర్బన్: కస్తూరిబా గాంధీ బాలిక విద్యా లయం ఉపాధ్యాయులకు జేఎంజే కళాశాలలో రెం డో విడత శిక్షణ తరగతులు జరుగుతున్న నేపథ్యం లో సుల్తానాబాద్ అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యం లో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. అవసరమైన ఉపాధ్యాయునిలకు డాక్టర్ రక్షిత్ వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. వైద్య శిబిరాన్ని మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ మువ్వా యేసుబాబు పరిశీలించారు. కార్యక్రమం లో వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలపై అర్జీలు అందజేయాలి



అర్జీలు పరిశీలిస్తున్న ఆర్డీవో నేలపు రామలక్ష్మి

రేపల్లె: సమస్యలుంటే ప్రజలు పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలు అందించి పరిష్కరించుకో వాలని ఆర్డీవో నేలపు రామలక్ష్మి తెలిపారు. స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మంలో ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి మాట్లాడారు. భూసమస్యపై పోటుమెరక గ్రామానికి చెందిన అమ్మిశెట్టి బరుండా సంజయ్ ఫిర్యాదు చేశారన్నారు. ఆర్‌అండ్ బీ రోడ్లపై దమ్ము చక్రాల బండ్లు తిరుతున్నాయని.. దీంతో రహదా రులు పాడైపోయే అవకాశం ఉందని.. దీనిపై చర్యలు తీసుకోవాలని రేపల్లెకు చెందిన కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశారన్నారు. సమస్య లను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో పరిష్కరించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

డ్వాక్రా మహిళలకు ఆరోగ్య అంశాలలోనూ తోడ్పాటు

వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి



పరీక్షల నివేదికల పంపిణీలో విజయలక్ష్మి, డాక్టర్ శారద, గోపాలకృష్ణ

తెనాలి: మహిళలకు ఆర్థికపరమైన అభివృద్ధికి తోడ్పడుతున్న వెలుగు ప్రాజెక్టు.. ఆరోగ్యప రమైన అంశాలలోనూ కృషి చేయటానికి శారద సర్వీస్ సొసైటీ సహకారంతో అవకాశం లభిం చడం సంతోషంగా ఉందని డీఆర్‌డీఏ వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మహి ళలకు ఆరోగ్యపరమైన అంశాలపై మండల, పట్టణ, జిల్లా సమాఖ్యా సమావేశాల్లో చర్చిం చడం మినహా.. తగిన కార్యాచరణ లేని తరుణం లో డాక్టర్ డి.శారద, మహిళలకు ఉచితంగా వ్యాధులకు స్క్రీనింగ్ చేసి సహకరించడం గొప్ప విషయమన్నారు. సొసైటీ సహకారంతో ఈ సేవ లను జిల్లాకు విస్తరిస్తామని తెలిపారు. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం లో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లా డారు. గత నెలలో డీ3 శారద సర్వీస్ సొసైటీ, తెనాలి ఆధ్వర్యంలో డాక్టర్ డి.శారద తన సత్య సాయి నర్సింగ్ హోమ్‌లో ఉచిత మెడికల్ క్యాం పును నిర్వహించారు. కొల్లిపర, తెనాలి మండ లాల ఏపీఎంల సహకారంతో డ్వాక్రా మహిళ లకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు సంబం ధించిన పరీక్షలు, అల్ట్రా సౌండ్ స్కానింగ్‌ను ఉచి తంగా నిర్వహించారు. ఆ పరీక్షల్లో 25 మందికి వ్యాధి లక్షణాలున్నట్టు గుర్తించారు. నివారణ సలహాలతో నివేదికలను సిద్ధం చేశారు. ఆయా నివేదికలను మండల తహసీల్దార్ కేవీ గోపాలకృ ష్ణకు, సంబంధిత మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో తెనాలి ఎంపీడీవో అత్తోట దీప్తి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ ఒరియెంటేషన్ శిక్షణలో భాగస్వాములు కావాలి

తెనాలి టౌన్: విద్యార్థులు ఇన్‌స్పైర్ ఒరియెంటేషన్ శిక్షణలో భాగస్వా ములు కావాలని ఉపవిద్యాశాఖాధికారి శాంతకుమారి పిలుపునిచ్చారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో సోమవారం ఇన్‌స్పైర్ రిజిస్ట్రేషన్‌పై సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా సైన్స్ అధికారి ఎస్‌కే గౌసుల్ మీరా సమావేశానికి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా శాంతకుమారి పాల్గొని కార్యక్రమానికి సం బంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసి భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దుదామని ఆమె సూచించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని సైన్స్ ఉపాధ్యాయులు, ఇన్‌స్పై ర్ ఒరియేంటేషన్ శిక్షణలో విద్యార్థులను భాగస్వాములను చేయాల ని, విధిగా రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎం ఈవో వి.జయంతిబాబు, రిటైర్డ్ హెచ్‌ఎం ఆర్.శివనాగేశ్వరరావు, రిసోర్స్‌పర్సన్‌లు డి.శివశంకరరావు, డి.వి.రమణ, అప్పారావు, తదిత రులు పాల్గొన్నారు.